


# గురు దక్షిణ

-నవీన సాహితీ బాష

'ముగ్గుబుట్ట' లాంటి తల—ముడుతలు పడ్డ నుదురు – 'వెండితీగ'ల్లా మెరుస్తూ కనుబొమలు—కళ్ళను రెండింతలు చేసి చూపించే మందమయిన చత్వారం కళ్ళద్దాలు – పాలిపోయిన చెక్కిళ్ళ లోగుంటల్లో నిలిచిన చెమట-వార్ధక్యం బరువుకు వంగిపోయిన వెన్ను—శరీరాన్నంతా కుదిపేసే ఉబ్బసం తాలూకు దగ్గు—ఆయాశం—నీరసం—కాళ్ళు కదలని స్థితి—చెమటను సైతం తుడుచుకోజాలని అశక్తతో

కూడిన బలహీనమయిన చేతులు—మనసులో ఆవేదన — మెదడులో ఆందోళన — ఒళ్ళంతా నిస్సహాయ ఆవేశం—వీటన్నిటి మధ్యన సజీవంగా—పుష్కిగా—దండిగా మాత్రం—ఓ ఆశ! అదే... ఏ రోజుకారోజు 'పింఛన్' అందుతుంది, ప్రభుత్వం నుండి రావలసిన బకాయి తాలూకు డబ్బు వస్తుందనేదే —

బాగా మాసిపోయిన పొడుగు చేతుల చొక్కా, అంతేవాసి పంచె, పూర్వకాలపు వాసనగా చొక్కాపై గుండీల్లేని చిరుగుల నల్లకోటు, కోటు జేబులో కనిపిస్తూ కాగితాలకట్ట, ఓ పెన్ను. 'స్ట్రైప్స్' తెగిపోగా పురికొసతో ముడి వేసి నిలిపిన బాగా అరిగిపోయిన రంగు వెలిసిన పాత స్లిప్పర్లు, ఓ చేతిలో చిరుగుల కోటును 'డామినేట్' చేస్తూ, ఆకారాన్నిబట్టి మాత్రమే అనుకునేందుకు వీలుగా ఓ గొడుగు—ఇవీ ఆ ఆశాజీవిని గుర్తించేందుకు ఆనవాళ్ళు. ఇంతకూ ఈ ఆశాజీవి ఓ రిటైర్డైన బడి పంతులు... అందునా తెలుగు పండితుడు. 'పరమాణు' వంత సైజు కొంపలో ఎప్పుడూ, విచ్ఛేదన కాస్కారం కల్పించే దరిద్రం — ఆ ఇంట్లో ఎప్పుడూ తిట్లు, తగాదాల ప్రేలుళ్ళే... అయినా మొండిగా బ్రతుకుతూ...జీవచ్ఛవాల్లా ...ఆ కొంపలో మాస్టారుపై ఆధారపడి ఓ ఆరు జీవాలు...భార్యను మినహాయించగా — మిగిలిన ఐదుగురూ ఆడపిల్లలే. ఈ ఐదుగురూ పెద్ద మనుషులై కూర్చునుండి పోయారు ఇంట్లోనే. 'పింఛన్', పూర్వం తనకు ప్రభుత్వపరంగా రావలసిన డబ్బులు అందితే— ముందుగా పెద్ద మ్మాయి పెళ్ళి చేసెయ్యాలని మాస్టారి ఆశ... మంచైనా, చెడైనా తొందరగా జరిగిపోతేనే మంచిది ఈ కాలంలో... ఇదే మాస్టారి తపన.

ఆఫీసు వరండాలో బెంచీమీద చతికిల బడ్డారు మాస్టారు. విద్యాశాఖాధికారి గదిముందు, స్టూలుపై గుర్రుపెట్టి నిద్రపోతున్న ప్యూన్ రంగయ్య ఆఫీసర్‌గారు బెల్లును మ్రోగించడంతోనే ఉలిక్కిపడి లేచి, బెంచీవంక చూశాడు. మాస్టారు! ప్రతిరోజు మాదిరిగానే, ప్రతిరోజూ వచ్చే సమయానికే వచ్చి కూర్చునున్నారు. రంగయ్య మాస్టారి దగ్గిరగావెళ్ళి, ఓ చెవినిటు పారేయమని "మాస్టారుకు సైగచేసి" 'కొత్తాఫీసర్‌గా రొచ్చి'న వార్తను చెప్పాడు. దాంతో మాస్టారుగారి కళ్ళల్లో కొత్తవెలుగు... రెక్కలు కట్టుకొని సరికొత్త ఆశ. ఈ కొత్తాయనైనా తన పింఛన్ను తొందరగా ఇప్పిస్తాడేమోనని. వెంటనే గదిముందుకు దూసుకొచ్చేశారు. నరాల్లో కొత్త రక్తం... కళ్ళల్లో కొత్త కాంతి... గట్టి హామీ దొరికినట్లు తృప్తి... తహ తహ... తొందరపాటు... ఇవన్నీ కలిసి మాస్టారుగార్ని ఎపుడెపుడు ఆఫీసరు గదిలో కెళ్దామా అన్నట్లుగా అలజడిని రేకెత్తిస్తున్నాయి. కాని... "కాళ్ళకు బంధం"లా రంగయ్య లేడా సమయంలో. లోపలున్నాడు. వాడు బయటి కొచ్చి తనను 'అయ్యగారు రమ్మంటున్నారంటే' గాని తను లోపలికెళ్ళడానికి వీల్లేదు. ఇంతలో రంగయ్య వచ్చాడు."

"లోపలి కెళ్ళండంటూ" సైగ చేశాడు.

మాస్టారు లోపలి కడుగుపెట్టారు—తలెత్తి చూశారు ఆశ్చర్యం! ఎదురుగ్గా... దేవుడిలా.. తన శిష్యుడు... ఆనందరావు .. సందేహంలేదు.. నిజంగా ఆనందరావే... మాస్టారు పట్టరాని సంతోషంతో ఉక్కిరిబిక్కిరవుతూ దేవుడు వరమిచ్చేందుకు ప్రత్యక్షమయిన క్షణం, భక్తుడు పులకరించి పోతున్నట్లుగా నిలువెల్లా పులకరించి పోసాగారు.

*   *   *

ఆనందరావు మాస్టార్ని చూడటంతోనే ఒక్కసారిగా కుర్చీలోంచి లేచి గబ గబా పరిగెత్తుక వచ్చి మాస్టారి కాళ్ళకు వంగి నమస్కరిస్తూ "మాస్టారూ! ఎన్నాళ్ళకెన్నాళ్ళకు మాస్టారూ ఇది నా అదృష్టం మాస్టారూ! ఇది, నా పాలిటి అపురూపమయిన వరం మాస్టారూ! ఇంకా నిలబడే ఉన్నారా! అయ్యొయ్యో! క్షమించండి మాస్టారూ! ఇంతసేపూ మిమ్మల్ని నిల్చోబెట్టే మాట్లాడాను. రండి... రండి... అటు కాదు... ఇటు... నా సీట్లో కూర్చోండి! ఈ సీటు నాది కాదు మీది మాస్టారూ! ఇది మీరు పెట్టిన విద్యాభిక్ష ఫలితమే మాస్టారూ! ఇది మీ చలవే మాస్టారూ! మీ పని నేను చేయకపోవడమేమిటి మాస్టారూ! అసలు మీ శిష్యపరమాణువు కింతటి సువర్ణావకాశం లభ్యం కావడమే నిజంగా పూర్వజన్మ సుకృతం మాస్టారూ! చెప్పండి మాస్టారూ! చెప్పండి" మాస్టారి రెండు చేతుల్ని తన చేతుల్లోకి తీసుకొని, వినయంగా ఎంతో సౌమ్యంగా కుదిపి కుదిపి మరీ అడుగుతున్నాడు ఆనందరావు.

*   *   *

మాస్టారికి, అప్పటిగ్గాని స్పృహ రాలేదు. ఇంతసేపూ శిష్యుని ఆదరాభిమానాలకు ముగ్ధులై తనలోతనే ఉప్పొంగిపోతున్న మాస్టారు తలెత్తి చూశారు. ఎదురుగా నిలబడిలేడు ఆనందరావు. తన చేతులు ఆనందరావు చేతుల్లో లేవు. ఆనందరావు తన సీట్లోనే కూర్చొని సిగార్ కాలుస్తూ పొగను వదులుతూ 'సీలింగ్ ఫాన్' వంకే చూస్తున్నాడు అయితే ఇదంతా భ్రమేనా? ఇంతసేపూ జరిగింది తనాశించి, ఊహించుకున్నదేనా? ఇదంతా నిజంకాదా? కల చెదిరిపోయి నట్లయింది మాస్టారి పరిస్థితి ఆనందరావు... తన శిష్యుడు ఆనందరావు . . తన ఉనికినే గమనించలేదింతసేపూను: అయితే తనింతసేపూ ఆనందరావు ఎదురుగా 'జడ్జీముందు దోషి'లా తలవంచుకు నిలబడే ఉన్నాడన్నమాట? ఆనందరావు కనీసం, తనవంక చూడనైనా చూడలేదు. కాని తనే.. ఎంత ఆఫీసర్ హోదాలో వున్నా, శిష్యుడేకదా అనుకొని అతన్నుండి తనకు లభించే ఆదరణను ఊహించుకోవడంతో, అది నిజమని భ్రమించేంతగా రక్తికట్టి తననింతసేపూ ఆనందరావు ఎదురుగా మూగగా నిలబెట్టింది.

మాష్టారు దగ్గారు, అప్పటిగ్గాని ఆనందరావు...కాదు కాదు...ఆఫీసర్ ఆనందరావుగారు తలెత్తి చూడలేకపోయారు, గురువుగారి వంక... గురువుగారనే సంగతైనా మరిచిపోయి, కనీస మర్యాదనైనా పాటించకుండా సంస్కారహీనంగా...అదీ తృణీకార వైఖరితో అసహనంగా...అంటీ అంటనట్లుగా అన్నట్లు చూసీ చూడనట్లుగా చూశాడు మాస్టారివంక ఆనందరావు. వ్యక్తి విలువను బట్టి, ఆ వ్యక్తి వంక



ఇటీవల కడపలో జరిగిన కడపజిల్లా తంతితపాలా క్రీడా సాంస్కృతికోత్సవాలలో శాస్త్రీయ నృత్యంలో (జూనియర్స్ విభాగంలో) కడపజిల్లా కలెక్టర్ శ్రీ భట్టాచార్యనుండి ప్రథమ బహుమతి అందుకున్న కుమారి ఉమామహేశ్వరి శిష్యురాలు బేబీ పవన పద్మాఠాకూర్.

# ఇ'వేమన' పద్యాలు




కూటికి వగలేక కూర్చున్నవారికి
అడుదావిమీద వాశగలదె
అన్న మదమువలన నఖిల మదంబులు
విశ్వదాభిరామ వినుర వేమ.

చూసే చూపుకు ఓ ప్రమాణాన్ని నిర్ణయించుకున్నవాడు ఆనందరావు.

మాస్టారే రెండు చేతులూ జోడించి "నమస్కారం సార్ !" అన్నారు.

ప్రతి నమస్కారమయినా చేయకుండా, 'ఆఁ...ఏవిటండీ ?" ప్రశ్నించాడు. తనకవతల ఏదో అర్జంటు పనున్నట్లుగా ఆనందరావు.

మాస్టారు ప్రమాన్పడిపోయారు. 'ఎంతో ఎత్తునుండి పడిపోయినట్లు'గా ఉంది మాస్టారి పని. చేజిక్కిన అదృష్టం జారిపోయినట్లయింది. మాస్టారుగా కాకపోయినా, ఓ వృద్ధుడిగానయినా భావించకుండా 'కూర్చోండి' అనే కనీస మర్యాదనైనా పాటించలేదు ఆనందరావు. కాలం ఎంత



## గు రు ద క్షి ణ

విచిత్రమైనది ? మనుషుల్ని అది ఎంతగా మారుస్తుందో చెప్పలేంకదా ? ఇలా ఆలోచిస్తున్న మాస్టారిని—

"ఏఁవిటండీ ! బెల్లంకొట్టిన రాయికిమల్లె నిల్చుండిపోయారు ? ఏమీ మాట్లాడరేం ?" గద్దించాడు ఆనందరావు.

ఉలిక్కిపడ్డారు మాస్టారు, మాటలు తడబడుతున్నాయి. నా పిం...నా పించ... పించన్ బాబూ ! అలాగే...నా బ... నా బ...నా బకాయి తాలూకుపైకం..."వణుకుతూ గద్గదికస్వరంతో తెలవిచ్చారు మాస్టారు.

"పింఛన్ గొడవా ! సరె! సరే! నే నీరోజునే 'జాయిన్' అయినాను. కొత్త 'అప్లికేషన్' ఇచ్చి, ఓ నెలాగిన తర్వాత రండి. అన్ని ఫైళ్ళతో పాటు మీ 'ఫైలూ' పరిశీలిస్తాను" చకచకా చెప్పేసి, లేచి మాస్టార్ని రాసుకుంటూ బయటి కెళ్ళిపోయాడు ఆనందరావు.

మాస్టారి పరిస్థితి మళ్ళీమొదటికే వచ్చింది. భయం. భయం...బెంగ. బెంగ...బ్రతుకు భయం మాస్టారు స్పృహతప్పి పడిపోయారు. రంగయ్య పరుగునవచ్చి ఇన్ని నీళ్ళు మాస్టారిముఖాన చల్లి, కండువాతో ముఖం తుడిచి, కాఫీ తాగించి, కూర్చోపెట్టాడు. స్పృహలో కొచ్చిన మాస్టారు చుట్టూ చూశారు. తను బయట వరండాలో... బెంచీమీద ఉన్నట్లుగా గమనించారు. ఎదురుగ్గా రంగయ్య ! మాస్టారివంక బాధగా, భక్తిగా చూస్తూ...మాస్టారు పెదవి విప్పారు.

"రంగయ్యా ! నా పరిస్థితి మళ్ళీ మొదటికే వచ్చేసిందయ్యా ! ఈ డబ్బు చేతికందకుంటే బిడ్డ పీటలమీద పెళ్ళి ఆగిపోతుంది !" గద్గదికంగా అంటున్న మాస్టారి కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి.

రంగయ్య చలించిపోయాడు. అతనిలో కదలిక ...

ఇంతలో రంగయ్య కుమారుడు మధుబాబు అటుగా వచ్చి మాస్టార్ని చూసి, ఆశ్చర్యపోయి—"ఏఁవిటి మాస్టారూ ? మీరిక్కడ ! ఇలా !" అంటూ తండ్రి వంక తిరిగి "ఏఁవిటి నాన్నా ! మాస్టారీ ఊళ్ళోనే ఉన్నారని, నాకు చెప్పనేలేదు" అడిగాడు.

"ముసలితనఁ వచ్చేసింది కదా బాబూ ! మరిచిపోయాను" సమాధానమిచ్చాడు రంగయ్య కొడుక్కి.

మధుబాబు వంగి మాస్టారి పాదాలకు నమస్కరించాడు. ఆ తర్వాత మాస్టార్ని తమ ఇంటికి తీసుకెళ్ళారు తండ్రీకొడుకులు. మాస్టారి ద్వారా, తండ్రి ద్వారా జరిగిన విషయమంతా గ్రహించాడు మధుబాబు.

ఆనందరావు మధుబాబు క్లాస్‌మేట్స్. ఇద్దరూ మాస్టారుగారి దగ్గర చదువుకున్నవాళ్ళే. మధుబాబు 'డ్యూటీ'లో 'జాయిన్' అయిన రోజున క్లాస్‌మేటే ఆఫీసర్ అని మురిసిపోయాడు. కాని మధుబాబుకూ ఆనందరావు ద్వారా మాస్టారిగారికి జరిగిన పరాభవమే జరిగింది. తను క్లార్కు, ఆనందరావు ఆఫీసర్ అనే విషయాన్ని గుర్తించుకొని మరీ మెసలసాగాడు మధుబాబు.

వారం రోజుల్లోనే మాస్టారమ్మాయిని కానీ కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసుకున్నాడు మధుబాబు.

"హే భగవాన్ ! ఆనందరావును మంచి మనిషిగా మార్చు, మధుబాబుకు సదా శుభం చేకూర్చు" అని ప్రార్థిస్తూ తృప్తిగా కన్నుమూశారు మాస్టారు. ★